18-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి ''అవ్యక్త బాప్ దాదా'' రివైజ్ 20-02-2001
మధువనం

''శివజయంతి అనేది వ్రతం తీసుకోవడము మరియు సర్వ సమర్పణ అవ్వడము యొక్క స్మృతి చిహ్నము''

ఈ రోజు త్రిమూర్తి రచయిత అయిన శివబాబా తమ పూజ్య సాలిగ్రామాలను కలుసుకునేందుకు వచ్చారు. కలుసుకోవాలి కూడా మరియు ఈ రోజు జరుపుకోవాలి కూడా. మీరందరూ విశ్వములోని నలువైపుల నుండి బాప్ దాదా జయంతిని చాలా ఉల్లాస-ఉత్సాహాలతో జరుపుకునేందుకు చేరుకున్నారు. తండ్రి జయంతిని జరపడానికి వచ్చాము అని పిల్లలు అంటారు మరియు పిల్లల జయంతిని జరపడానికి వచ్చాను అని తండ్రి అంటారు. మీరందరూ కూడా మీ జయంతిని, అలౌకిక జన్మదినాన్ని జరుపుకునేందుకు వచ్చారు. మొత్తము కల్పములో ఇటువంటి అతీతమైన మరియు ప్రియమైన జన్మదినం ఎప్పుడూ ఉండదు. తండ్రి మరియు పిల్లల జన్మదినం ఒక్కటే రోజు ఉండటము, ఇటువంటి జన్మదినాన్ని మొత్తము కల్పములో ఎప్పుడైనా చూసారా? ఎందుకంటే విశ్వ పరివర్తన కార్యములో శివబాబా, బ్రహ్మా దాదాతోపాటుగా బ్రాహ్మణులు కూడా తప్పకుండా కావాలి. బ్రాహ్మణులు లేకుండా యజ్ఞము సఫలమవ్వదు, అందుకే తండ్రి మరియు పిల్లల జన్మదినం అనగా జయంతి కలిసి ఉంటుంది. పిల్లలు మనసులోనే బాబాకు శుభాకాంక్షలను ఇస్తున్నారు మరియు బాబా బ్రాహ్మణ పిల్లలు ప్రతి ఒక్కరికీ అలౌకిక జన్మ సందర్భంగా కోటానుకోట్ల కంటే కూడా ఎక్కువగా మనస్పూర్వకమైన ఆశీర్వాదాలతో పాటు శుభాకాంక్షలను ఇస్తున్నారు. కనుక శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు! (అందరూ చేతులు ఊపారు). చాలా మంచిది - ఒక్క చేతితో కొట్టే చప్పట్లు మంచిగా అనిపిస్తాయి, రెండు చేతులతో కొట్టేవి కాదు. చాలా సంతోషంగా ఉంది కదా, అందుకే చేతులు ఆగడం లేదు, ఊగుతూనే ఉన్నాయి.

ప్రపంచములో భక్తులు కూడా శివ జయంతిని చాలా వైభవంగా జరుపుకుంటారు. కానీ వారు ఒక్క రోజు యొక్క జాగరణను మరియు ఒక్క రోజు యొక్క వ్రతాన్ని పాటిస్తారు. పిల్లలైన మీరు అజ్ఞాన నిద్ర నుండి మేల్కొనే సంకల్పాన్ని ఒక్క రోజు కోసం చెయ్యలేదు. జాగరణ వారు కూడా చేస్తారు కానీ మీరు ఒక సంగమయుగము యొక్క వజ్రతుల్యమైన జన్మ కొరకు జాగరణ చేసారు మరియు చేస్తూ ఉన్నారు. మేల్కొన్నారు కదా, ఇప్పుడిక మళ్ళీ నిద్రపోరు కదా! లేక కొద్దికొద్దిగా నిద్రపోతారా! అచ్ఛా, నిద్రపోకపోయినా కాస్త కునికిపాట్లు పడతారా! ఈ జాగరణ ఎటువంటి జాగరణ అంటే దీని వలన స్వయమూ మేల్కొంటారు, అంతేకాక ఇతరులను కూడా మేల్కొలుపుతారు. జ్ఞానము యొక్క జీవితములో జాగరణ చెయ్యటము అనగా అంధకారము నుండి ప్రకాశములోకి రావటము. ఈ అలౌకిక జాగరణ అందరికీ మంచిగా అనిపిస్తుంది కదా! జన్మ తీసుకున్నప్పటి నుండి, జయంతి జరుపుకున్నప్పటి నుండి ఏ, ఏ వ్రతాన్ని చేపట్టారు? గుర్తుంది కదా! పిల్లలు అంటారు - గుర్తుండటమేమిటి, మా జీవితమే సహజంగా వ్రతానికి చెందినదిగా అయిపోయింది. పవిత్రమైన ఆహారము, పవిత్రమైన వ్యవహారము మరియు పవిత్రమైన ఆలోచనలు, ఇవే జీవితముగా అయ్యాయి. ఒక్క నెల కోసమో, రెండు నెలల కోసమో కాదు, జీవితమే వ్రతాన్ని ఆచరించేదిగా అయిపోయింది. నేచురల్ అయిపోయింది మరియు నేచర్ (స్వభావం) అయిపోయింది. పవిత్రతా స్వభావము తయారైంది కదా! స్వభావము తయారైందా లేక తయారుచేసుకోవాల్సి వస్తుందా? తయారైపోయింది కదా? కేవలము తల ఊపండి, చాలు, తయారైందా? అపవిత్రత అనేది స్వభావము నుండి సమాప్తమైపోయింది మరియు పవిత్రత అనేది జీవితంలో ఇమిడిపోయింది. ఇటువంటి వజ్రతుల్యమైన శివ జయంతిని లేక సాలిగ్రామాల జయంతిని జరుపుకున్నారు. నలువైపులా ఉన్న దేశ-విదేశాలలోని పిల్లలు కూడా మనతోపాటు కలిసి జరుపుకుంటున్నారు. బాబాతోపాటు మరియు మీతోపాటుగా నలువైపులా ఉన్నవారు కూడా ఎంతో సంతోషపడుతున్నారు అనేది బాప్ దాదా చూస్తున్నారు.

ఈ రోజు విశేషంగా భక్తులు మీ స్మృతిచిహ్నంగా బలిని కూడా ఇస్తారు. మీరందరూ మనసా-వాచా-కర్మణా ద్వారా తండ్రి ముందు సమర్పణ అవుతారు, దీనికి స్మృతిచిహ్నంగానే భక్తులు తమను తాము బలి ఇచ్చుకోకుండా మేకను బలి ఇస్తారు. వారికి వేరే ఇంకేమీ దొరకలేదా, మేకే ఎందుకని దొరికింది? దీని రహస్యము కూడా మీకు తెలుసు, ఎందుకంటే దేహాభిమానానికి అన్నింటికంటే అతి పెద్ద కారణము ''మైపన్'' (నేను అన్న భావము). ఈ ''మైపన్'' ను అర్పణ చేసినప్పుడే బ్రాహ్మణులుగా అవుతారు. మేక కూడా ఏం చేస్తుంది? మే, మే... అంటుంది. ఇది దేహాభిమానానికి చెందిన మైపన్ కు గుర్తు మరియు దేహాభిమానానికి చెందిన మైపన్ అనేది చాలా సూక్ష్మమైనది కూడా మరియు రకరకాలుగా

కూడా ఉంటుంది. అన్నింటికంటే మొదటి మైపన్ - నేను శరీరమును, ఫలానాను. ఇంకా ముందుకు వెళ్తే సంబంధాలలో చిక్కుకునే విషయములో కూడా రకరకాల మైపన్ లు ఉన్నాయి. ఇంకా ముందుకు వెళ్తే పొజిషన్ కు సంబంధించి కూడా రకరకాల మైపన్ లు ఉన్నాయి. అంతకంటే కూడా సూక్ష్మమైనది తమ విశేషతకు చెందిన మైపన్, ఇది పై నుండి కిందకు తీసుకువచ్చేస్తుంది. విశేషత ప్రతి ఒక్కరిలో ఉంటుంది, స్థూలంగా గానీ లేక సూక్ష్మంగా గానీ ఏ విశేషత లేని మనుష్యాత్మలు ఎవ్వరూ లేరు. జ్ఞానీ జీవితంలో కూడా బ్రాహ్మణులు ప్రతి ఒక్కరిలో తక్కువలో తక్కువ ఒక విశేషత అయితే తప్పకుండా ఉంది, కానీ జ్ఞానీ జీవితంలోని విశేషత పరమాత్మ ఇచ్చిన వరము, అది పరమాత్మ ఇచ్చిన కానుక. పరమాత్మ ఇచ్చిన వరమును దేహాభిమానానికి వశమై మైపన్ లోకి తీసుకువచ్చినట్లయితే, నేను ఇటువంటివాడిని... అని అనుకుంటే, ఈ రాయల్ అభిమానము అతి పెద్ద మైపన్. మరి సమర్పణ అయితే అయ్యారు, కానీ ఇంకా ముందు ఏం చూడాలి?

టీచర్లు అందరూ స్వయాన్ని ఏమని చెప్పుకుంటారు? సమర్పణ అయినవారిమి అని కదా! టీచర్లందరూ సమర్పణ అయ్యారా? అచ్చా - ప్రవృత్తిలో ఉండేవారు సమర్పణ అయ్యారా? అయ్యారా, లేదా? పాండవులు సమర్పణ అయ్యారా? చాలా మంచిది, అభినందనలు. ఇకముందు ఏం చెయ్యాలి? సమర్పణ అయితే అయ్యారు, చాలా మంచిది. ఇకముందు దీనిని చెక్ చేసుకోవాలి, ఏంటో చెప్పమంటారా? సమర్పణ అయితే అయిపోయాము కదా, ఇప్పుడింకా ఏం చెయ్యాలి అని మీరు అంటారు? ఒకటేమో సమర్పణ మరియు దాని తర్వాతది సర్వ సమర్పణ. సర్వ అన్న మాటలో విశేషంగా అండర్ లైన్ చేయవలసినది ఏమిటంటే - మీ మనసు-బుద్ధి-సంస్కారాల సహితంగా సమర్పణ ఎందుకంటే ఎంతగా ముందుకు వెళ్తారో, పురుషార్థములో తీవ్రగతితో అడుగులు వేస్తారో మరియు వేస్తున్నారు కూడా, కానీ వర్తమాన వాయుమండలము అనుసారంగా బ్రాహ్మణ జీవితంలో కూడా మనసు మరియు బుద్ధిపై వ్యర్థము యొక్క ప్రభావము, చెడు యొక్క ప్రభావము కాదు, చెడు అనేది సమాప్తమైపోయింది కానీ వ్యర్థము మరియు నెగెటివ్ యొక్క ప్రభావము ఎక్కువగా ఉంది, అందుకే యథార్థమైన మరియు సత్యమైన నిర్ణయము తీసుకునే రియలైజేషన్ శక్తి తక్కువైపోతుంది. అవును, ఇది తప్పు, ఇది కరక్టు కాదు అని వివేకము ద్వారా రియలైజేషన్ అవుతుంది, కానీ ఒకటేమో వివేకము ద్వారా రియలైజ్ అవ్వటము, మరొకటి హృదయము ద్వారా రియలైజ్ అవ్వటము. ఒకవేళ హృదయముతో ఏ విషయాన్ని అయినా రియలైజ్ అయినట్లయితే ప్రపంచము మారినా కానీ స్వయము మారరు. మరియు సంస్కారాలనేవి పాత 63 జన్మలవైన కారణంగా అవి నేచురల్ అయిపోయాయి, దీనినే వేరే మాటలలో ఏమంటారంటే - ఇది తప్పు కాదు, ఇది నా నేచర్. పాత సంస్కారాలు కొన్ని తొలగిపోతాయి, కొన్ని అణిగి ఉండి మళ్ళీ బయటకు వస్తాయి. కానీ సర్వ సమర్పణ అంటే అర్థము - మనసులోని భావము మరియు భావన ప్రతి ఆత్మ పట్ల పరివర్తన అవ్వాలి, దీనినే బాప్ దాదా ఇలా అంటారు - ఎటువంటి ఆత్మ అయినా గానీ, రకరకాలుగా అయితే తప్పకుండా ఉంటారు, ఇది కల్పవృక్షము, వెరైటీ లేకపోతే శోభించదు, కానీ ప్రతి ఆత్మ పట్ల శుభ భావన మరియు శుభ కామన ఉండాలి. అశుభ భావనను కూడా పరివర్తన చేసి శుభ భావనను పెట్టుకోవాలి మరియు శుభ భావనను ఇవ్వాలి. వీరు తప్పకుండా మారుతారు అని ప్రతి ఆత్మ పట్ల శుభ కామన ఉండాలి. వీరు మారనే మారరు అని అనుకోకూడదు, వీరు మారనే మారరు అని వారి విషయములో జడ్జిగా అయ్యి జడ్జిమెంటును ఇవ్వకండి. ప్రకృతిని కూడా పరివర్తన చేసి సతోగుణీగా తయారుచెయ్యాల్సిందే, తయారుచెయ్యాల్సిందే అని ఛాలెంజ్ చేసారు. తయారవుతుందా, లేదా అన్న ప్రశ్నే లేదు, తయారుచెయ్యాల్సిందే. తయారుచెయ్యాల్సిందే అన్న మాటను అండర్ లైన్ చేసారు. మరి ప్రకృతి మారగలిగినప్పుడు ఆత్మ మారలేదా? ఆత్మ అయితే ప్రకృతికి యజమాని. మరి ప్రకృతి మారినప్పుడు యజమాని ఎందుకు మారడు? కనుక వర్తమాన సమయములో ఈ మనసు-బుద్ధి-సంస్కారాలు స్వయానివి పరివర్తన అవ్వాలి మరియు సర్వులవి పరివర్తన అవ్వాలి - ఇదే సేవ.

ఈ సంవత్సరంలో ఏం చెయ్యాలి అని అందరూ అడుగుతుంటారు. డబుల్ సేవ చెయ్యాలి. ఒకటేమో స్వయాన్ని సర్వ సమర్పణ చేయడము మరియు స్వయాన్ని ఎంతగా సమర్పణ చేయండి అంటే మీ వాయుమండలము, మీ వైబ్రేషన్లు, మీ సాంగత్యము, మీ మనసు యొక్క సహయోగము, మీ మనసు నుండి వెలువడే ఆశీర్వాదాలు, ఇతరులను కూడా సహజంగా పరివర్తన చేయడములో సహయోగాన్ని ఇవ్వాలి. ఇంతగా స్వ పరివర్తనను చేసుకోవాలి. సర్వస్వాన్ని సమర్పితం చేయాలి. ఒకటేమో ఈ సేవ, మరొకటి లోక సేవ. రిజల్టులో ఏం చూసారంటే, నలువైపులా దేశములో, విదేశములలో, గ్రామాలలో బ్రాహ్మణ పిల్లలందరూ ఇప్పటివరకు ఏ సేవనైతే చేసారో అదంతా బాబాపై ప్రేమతో చేసారు, అందుకు బాప్ దాదా చాలా-చాలా-చాలా అభినందనలను ఇస్తారు. ఇకముందు ఏం చెయ్యాలి?

బాప్ దాదా చూసారు, ఎవరెవరైతే బ్రాహ్మణులుగా అయ్యారో, బ్రాహ్మణులలో కూడా వృద్ధి జరిగింది, ఇంకా తీవ్రగతితో వృద్ధి జరగనున్నది. కానీ దానితో పాటు లోక ప్రియమైన సేవ ఏదైతే చేసారో, రకరకాల ప్రాజెక్టుల ద్వారా సేవ జరుగుతూ ఉంది, అది చాలా బాగుంది. ఇప్పుడు భిన్న-భిన్న స్థానాలలో సహయోగీ ఆత్మలు చాలా బాగా నిమిత్తంగా అయ్యారు. సహయోగులైతే చాలా మంచిగా ఉన్నారు, సహయోగము యొక్క ఒక అడుగును వేసారు, ఒక అడుగునైతే వేసారు కానీ ఇంకొక అడుగు సహజయోగి, కర్మయోగి. కర్మయోగులుగా లేక సహజయోగులుగా కూడా కొంతమంది తయారయ్యారు, ఇది రెండవ స్థితి. ఇప్పుడు ఇటువంటి ఆత్మలు ప్రాక్టికల్ స్వరూపముతో స్టేజ్ పై పాత్రను అభినయించాలి. మైక్ స్టేజ్ పై ఉంటుంది కదా! కనుక మైక్ గా అయ్యి సేవా స్టేజ్ పై ప్రత్యక్ష స్వరూపములో కూడా తప్పకుండా వస్తారు. మీరు మైట్ (శక్తి), వారు మైక్. ఎలాగైతే బ్రహ్మాబాబా అవ్యక్త రూపంలో మైట్ గా ఉన్నారు మరియు పిల్లలైన మిమ్మల్ని మైక్ గా తయారుచేసారు, అలాగే మీరు మైట్ గా అవ్వండి మరియు అటువంటి మైక్ లను తయారుచెయ్యండి. అటువంటివారు ఉన్నారు, చాలా మంచి-మంచివారు, ఆశావాదులు, వేగంగా వెళ్ళేవారు ఉన్నారు. ఇప్పుడు కేవలం అటువంటి మరికొంతమంది ఆత్మలతో కనెక్షన్ ను పెంచే అవసరము ఉంది. ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి అని వారు అనుకుంటుంటారు. మీరు మైట్ గా అయ్యి వారికి ఎటువంటి విధిని వినిపించండంటే వారు లౌకిక వృత్తి మరియు అలౌకిక సేవ, రెండింటి బ్యాలెన్సును పెట్టుకుంటూ లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్ యొక్క లైన్ లోకి రావాలి. ఇటువంటివారు ఉన్నారు, ప్రత్యక్షమవ్వాలి. మీరు కేవలం కనెక్షన్ మరియు కరెంట్ ను ఇవ్వండి, ఆత్మికత యొక్క కరెంట్, వైబ్రేషన్లు, వాయుమండలము యొక్క కరెంట్ మరియు విధి అందించండి, తద్వారా బ్యాలెన్సు పెట్టుకునే జీవితము చాలా మంచిది మరియు సహజమైనది అని అనిపించేలా చేయడానికి వారు నిమిత్తులవ్వాలి. సరేనా! ఏం చెయ్యాలో విన్నారు కదా!

చిన్న-చిన్న పుష్పగుచ్ఛాలనైతే తయారుచెయ్యండి. పెద్ద పుష్పగుచ్ఛము కాకపోయినా, 5 పుష్పాలతో కూడిన పుష్పగుచ్ఛాన్నైనా, 10 పుష్పాలతో కూడిన పుష్పగుచ్ఛాన్నైనా తీసుకురండి. అన్నివైపుల వారు బాప్ దాదా దృష్టిలో ఉన్నారు. విన్నారా! పాండవులు విన్నారా? చాలా మంచిది.

డబుల్ విదేశీయులు జంప్ చెయ్యటం లేదు, ఎగురుతున్నారు. మరి మొదటి పుష్పగుచ్ఛాన్ని విదేశీయులు తీసుకువస్తారా లేక భారత్ వారు తీసుకువస్తారా? ఎవరు తీసుకువస్తారు? లేక ఇరువురూ ఒకేసారి తీసుకువస్తారా? ఒకవైపు నుండి విదేశాలది, మరొకవైపు నుండి భారత్ ది, రెండు పుష్పగుచ్ఛాలూ స్టేజ్ పైకి వస్తాయి. ఎలా అయితే ఈ ఉత్సవాన్ని జరుపుతారో అలా ఆ ఉత్సవాన్ని కూడా జరుపుతారు, రెండు పుష్పగుచ్ఛాల ఉత్సవము, భారత్ ది కూడా మరియు విదేశాలది కూడా. సరేనా? విదేశీయులు ఏమనుకుంటున్నారు? సరేనా. మరి తర్వాత సీజన్ లో తీసుకువస్తారా? తీసుకురావాలా? భారత్ వారు తీసుకువస్తారా? లౌకిక మరియు అలౌకిక వృత్తులలో బ్యాలెన్స్ పెట్టుకునేవారిని తీసుకురావాలి. మీలా కేవలం బ్రాహ్మణ జీవితము కలిగినవారు కాదు, లౌకిక జీవితము కూడా మరియు అలౌకిక జీవితము కూడా ఉండాలి, అటువంటివారి ప్రభావము ఎక్కువ ఉంటుంది. మీ నుండైతే దృష్టిని తీసుకోవటానికి వస్తారు. అచ్ఛా - జయంతీ, ఏమాలోచిస్తున్నారు?

పేర్లు ఆలోచిస్తున్నారా? ఈ నిర్మల, మోహిని పేర్లు ఆలోచిస్తున్నారు కదా! ఇక్కడ పాండవులను చూడండి, భారత్ లోని పాండవులు ఏమైనా తక్కువా, వారు అల్లా సమానమైనవారు. ఇక్కడ చూడండి, కొంతమంది అయితే ఇక్కడ కూర్చుని ఉన్నారు కూడా. ఈ బ్రెయిన్ ఎదురుగా కూర్చుని ఉన్నారు కదా! (ఆస్ట్రేలియాకు చెందిన బ్రెయిన్ సోదరునితో) పుష్పగుచ్ఛాన్ని తయారుచెయ్యాలి కదా! చాలా మంచి-మంచివారు ఉన్నారు. మీరు ఏమని పిలుస్తారు, యన్.సి.ఓ. (నేషనల్ కార్డినేటర్స్), మంచిది. విదేశాలకు చెందిన యన్.సి.ఓ.లు చేతులెత్తండి. యన్.సి.ఓ.లుగా అవ్వటము సహజమైన విషయము కాదు, అద్భుతాలు చెయ్యాల్సి ఉంటుంది. చెయ్యగలరు, అదేమంత పెద్ద విషయము కాదు ఎందుకంటే ధరణి తయారుగా ఉంది. బీజము కూడా వేసి ఉంది, కేవలం పాలన అనే నీటిని అందించాలి. ఇప్పుడు బీజానికి పాలన అనే నీరు కావాలి. అచ్ఛా.

టీచర్లు కూడా చాలామంది వచ్చారు. టీచర్లకు కూడా అభినందనలు. మీరే కదా సేవ చేసారు! కనుక సేవకు అభినందనలు. అచ్ఛా. గుజరాత్ పరిస్థితి ఎలా ఉంది? (గుజరాత్ లో చాలా పెద్ద భూకంపము వచ్చింది) అలజడి గుజరాత్ నుండే ప్రారంభమైంది. ఎక్కువ అలజడి గుజరాత్ లో జరిగింది మరియు విదేశాలలో కూడా కొద్దికొద్దిగా మొదలైంది. భయపడటం లేదు కదా! భూమి అయితే కదులుతుంది, కానీ హృదయమైతే కదలటం లేదు కదా! ఎక్కడైతే భూకంపము వచ్చిందో, నష్టము వాటిల్లిందో, అక్కడి నుండి వచ్చినవారు లేచి నిలబడండి.

అహ్మదాబాదువారు కూడా లేచి నిలబడండి. అచ్చా. హృదయము కదిలిందా లేక భూమి కదిలిందా? ఏం జరిగింది? హృదయములో కొద్దిగా అలా ఇలా అయ్యిందా? అవ్వలేదా! ధైర్యవంతులు. బాప్ దాదా చూసారు, పిల్లలు తమ ధైర్యము మరియు బాబా యొక్క ఛత్రఛాయతో తమ రికార్డును మంచిగా పెట్టుకున్నారు. ఎవ్వరూ ఫెయిల్ అవ్వలేదు, అందరూ పాస్ అయ్యారు, కొందరు తక్కువగా, కొందరు ఎక్కువగా పాస్ అయ్యారు. ప్రతి స్థానములో అందరూ నంబరువారుగా అయితే ఉంటారు. కానీ పాస్ అయ్యారు. అభినందనలు. అన్నింటికంటే నాజూకు స్థానము నుండి ఎవరు వచ్చారు? (భుజ్ నుండి ఒకరు, బచావూ నుండి ఒక అక్కయ్య వచ్చారు) అచ్చా, భుజ్ లో మీరు వేలాది భుజాలు కలవారితోపాటుగా ఉన్నారు. అచ్చా, పరీక్షలో పాస్ అయ్యారు. చాలా బాగా చేసారు. ఇకముందు కూడా చలించకూడదు. ఇప్పుడిక జరుగుతూనే ఉంటుంది, భయపడకండి. (ప్రతిరోజు భూకంపం వస్తుంది). రానివ్వండి. చూడండి, పరివర్తన అయితే అవ్వాలి కదా! కావున ప్రకృతి కూడా తన పని తాను చేస్తుంది కదా! మనుష్యాత్మలు ప్రకృతిని తమోగుణీగా చేసారు కనుక అది తన పని తాను చేస్తుంది కదా. కానీ ప్రతిదీ ఆట. డ్రామా ఆటలో ఇది కూడా ఒక ఆట. ఆటను చూస్తూ మీ అవస్థను కింద-మీద చేసుకోకండి. మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మల యొక్క స్వ స్థితిపై పర-స్థితి ప్రభావాన్ని చూపకూడదు. ఇంకా ఆత్మలను మానసిక ఆందోళనల నుండి విడిపించేందుకు నిమిత్తులుగా అవ్వండి ఎందుకంటే మనసులోని ఆందోళనను మీరు మెడిటేషన్ ద్వారానే తొలగించగలరు. డాక్టర్లు వారి పనిని వారు చేస్తారు, సైన్స్ వారు వారి పనిని వారు చేస్తారు, గవర్నమెంటు తన పనిని తను చేస్తుంది. మీ పని మనసులోని ఆందోళనను, టెన్షన్ ను తొలగించటము. టెన్షన్ ఫ్రీ జీవితాన్ని దానముగా ఇవ్వండి, సహయోగాన్ని ఇవ్వండి. ఏ విధంగా వర్తమాన సమయములో దేశ-విదేశాలవారు సహయోగులుగా అయ్యి సహయోగాన్ని ఇస్తున్నారు కదా! వారు చాలా బాగా చేస్తున్నారు. దీని బట్టి ఏం నిరూపణ అవుతుందంటే, విదేశాలలోనివారైనా లేక మరెవరైనా గానీ, వారికి భారత్ దేశము పట్ల ప్రేమ ఉంది. ప్రతి ఒక్కరూ తమ-తమ పనినైతే చేస్తున్నారు, మీరు మీ పనిని చేస్తున్నారు. ఎలాగైతే నిప్పు అంటుకున్నప్పుడు నిప్పును ఆర్పేవారు భయపడరు, నిప్పును ఆర్పుతారు, అలాగే మీరందరూ కూడా మనసులోని ఆందోళన యొక్క నిప్పును ఆర్పేవారు. అచ్చా!

మరి గుజరాత్ వారు గట్టిగా ఉన్నారు కదా! వేలాది భుజాల ఛత్రఛాయలో ఉన్నారు. భూకంపం ఎక్కడ వచ్చినా సరే, ఇప్పుడైతే గుజరాత్ ను చూసి అనుభవజ్ఞులుగా అయిపోయారు కదా, అది ఎక్కడైనా రావచ్చు. చూడండి, ప్రకృతిని ఎవ్వరూ ఆపలేరు. గుజరాత్లో రా, ఆబులో రావద్దు, బాంబేలో రావద్దు అని ఇలా ఆపలేరు. అది స్వతంత్రమైనది. కానీ అందరూ తమ స్వస్థితిని స్థిరంగా, దృఢంగా పెట్టుకోవాలి మరియు బుద్ధిని, మనసు యొక్క లైన్ ను క్లియర్ గా ఉంచుకోవాలి. లైన్ క్లియర్ గా ఉన్నట్లయితే టచింగ్ లభిస్తుంది. బాప్ దాదా ఇంతకుముందు కూడా చెప్పారు - వారిది వైర్ లెస్, మీది వైస్ లెస్ (నిర్వికారీ) బుద్ధి. ఏం చెయ్యాలి, ఏమవుతుంది అన్న విషయములో నిర్ణయం స్పష్టంగా మరియు శీఘ్రంగా ఉంటుంది. బయటకు వెళ్ళాలా, లోపల కూర్చోవాలా, తలుపు దగ్గర కూర్చోవాలా, మేడపై కూర్చోవాలా అని ఇలా ఆలోచిస్తూ ఉండకూడదు. ఎక్కడైతే రక్షణ ఉంటుందో మీ కాళ్ళు అక్కడికే వెళ్తాయి. మరియు ఒకవేళ చాలా భయపడితే, నిజానికైతే భయపడకూడదు, కానీ చాలా భయపడితే, భయమనిపిస్తే ఆశ్రయ స్థానమైన మధుబన్ ఇల్లు మీదే. భయపడవద్దు. ఇప్పుడైతే ఏమీ జరగలేదు, ఇప్పుడింకా అంతా జరిగేది ఉంది, భయపడవద్దు, ఇది ఆట. పరివర్తన అవ్వాలి కదా. వినాశనము కాదు, పరివర్తన అవ్వాలి. అందరిలోనూ వైరాగ్య వృత్తి ఉత్పన్నమవ్వాలి. దయాహృదయులుగా అయ్యి సర్వ శక్తుల ద్వారా సకాష్ ను ఇచ్చి దయ చూపించండి. అర్థమైందా! అచ్చా.

ఇప్పుడు ఒక్క సెకండ్లో మనస్సు మరియు బుద్ధిని ఏకాగ్రము చెయ్యగలరా? స్టాప్ అంటే స్టాప్ అయిపోవాలి. ఇప్పుడు ఒక్క సెకండు కోసం మనసు మరియు బుద్ధిని పూర్తిగా ఏకాగ్రము చేసి బిందువుగా అయ్యి, బిందువులో ఇమిడిపోండి. అచ్చా. (బాప్ దాదా డ్రిల్ చేయించారు)

నలువైపులా ఉన్న సర్వ శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మలకు, నలువైపులా ఉన్న సదా దృఢ సంకల్పమనే వ్రతాన్ని పెట్టుకునే అచంచల ఆత్మలకు, నలువైపులా ఉన్న ధైర్యము మరియు ఉల్లాసములతో స్వ సేవను మరియు లోక కళ్యాణ సేవను చేసే మహాన్ సేవాధారీ ఆత్మలకు, నేటి శివజయంతికి, వజ్రతుల్య జయంతికి, అతీతమైన మరియు ప్రియమైన జయంతికి శుభాకాంక్షలు మరియు ఆశీర్వాదాలతోపాటు ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- తండ్రి స్నేహాన్ని హృదయములో ధారణ చేసి సర్వ ఆకర్షణల నుండి ముక్తులుగా ఉండే సత్యమైన స్నేహీ భవ

తండ్రి పిల్లలందరికీ ఒకే రకమైన స్నేహాన్ని ఇస్తారు కానీ పిల్లలు తమ శక్తి అనుసారంగా ఆ స్నేహాన్ని ధారణ చేస్తారు. అమృతవేళలోని ఆది సమయములో తండ్రి స్నేహాన్ని ధారణ చేసినట్లయితే హృదయములో పరమాత్మ స్నేహము ఇమిడి ఉన్న కారణంగా ఇతర ఏ స్నేహము వారిని ఆకర్షితం చేయదు. ఒకవేళ హృదయంలో పూర్తి స్నేహాన్ని ధారణ చేయకపోతే, హృదయములో ఖాళీ ఉన్న కారణంగా మాయ భిన్న-భిన్న రూపాలతో అనేక స్నేహాల వైపుకు ఆకర్షితం చేస్తుంది, అందుకే సత్యమైన స్నేహీగా అయ్యి పరమాత్మ ప్రేమతో నిండుగా ఉండండి.

స్లోగన్:- దేహము, దేహపు పాత ప్రపంచము మరియు సంబంధాల నుండి పైకి ఎగిరేవారే ఇంద్రప్రస్థ నివాసులు.

సూచన:- ఈ రోజు నెలలోని మూడవ ఆదివారము, అంతర్జాతీయ యోగ దివసము, బ్రహ్మావత్సలందరూ సంగఠిత రూపములో సాయంత్రం 6.30 గం.ల నుండి 7.30 గం.ల వరకు విశేషంగా దయాహృదయులైన బాబాతో పాటుగా మాస్టర్ దయాహృదయ స్వరూపములో స్థితులై సర్వాత్మలకు పవిత్రతా బలాన్ని ఇవ్వండి, పవిత్రమైన వైబ్రేషన్లను వాయుమండలములో వ్యాపింపజేసే సేవను చెయ్యండి.